(7)

# సుడిగాలిలోని దీపం

రచన :
శ్రీమతి ఆర్. వసంత

నా భర్త గోపాల్ మానవుడులాగ వుంటేను, దుర్మార్గులకు ఎన్ని అలవాట్లు వుంటుందో అన్నీ వున్నది. క్లబ్బుల్లో పేకాట, త్రాగుడు, జూదం అన్నీ వుంది. భార్య వుంటేనూ స్త్రీలసాంగత్యం, వ్యభిచారం అన్నీ ఆతనితోనే కలసివుండ సాగింది.

కుటుంబరహస్యాలు బయటకు తెలియకుండా వుంచాలని, నాలోని బాధలను ఎవరికీ చెప్పకుండా నాలో అణచుకుంటూ వచ్చాను. నాతండ్రి తనకుమార్తెను పలుకుబడి, హోదాకలవానికి యిచ్చి పెండ్లి చేశానని ఊరిలో కొందరికి చెప్పుకుంటేను, తుదకు వారికి, నాకు నాకుటుంబరహస్యాలు తెలుపలేదు.

ఒకరోజు నాన్న నన్ను చూడటానికి గ్రామంనుండి వచ్చారు.

'రండినాన్న! రండి! ఏమిటి ఉత్తరమైనా వ్రాయకుండా వచ్చారు. మీరు వస్తారని కార్డుముక్క వ్రాసివుంటే స్టేషనుకు కారు పంపేదాన్నికదా! అని ప్రశ్నలవర్షం కురిపించింది రాధ.

సామాన్లు ప్రక్కనవుంచి దశరథరావు సోఫాలో కూర్చొని 'ఏమీలేదమ్మా! నిన్ను, అల్లుడుగారిని చూచి పండక్కి పిలవాలని వచ్చాను. నిన్నుచూచి చాలారోజులు అయిందికదామ్మా! ముఖ్యంగా నిన్ను చూడాలని వచ్చాను అని అన్నాడు.

రాధకు ఆమాటలు అంటూవుంటే నాన్న మమకారం, ప్రేమనుచూచి కంట్లో నీరు గిర్రున తిరిగింది. ఏమీ మాట్లాడలేక 'కాఫీ తీసుకవస్తాను వుండండి' అని లోనికి వెళ్ళి మరో ఐదునిమిషాల్లో కాఫి తీసుకవచ్చి నాన్నకి యిచ్చింది.

దశరథరావు కాఫి త్రాగుతూవుండగా 'నాన్న పంటలు ఎలావుంది? అక్కడ అందరు బాగున్నారా?' అని ప్రశ్నించగా—

'ఆ! అందరు బాగున్నారమ్మా! యీ సంవత్సరము పంటలుకూడా బాగానే పండింది. ఈసారి పైరు కోతకోసి, నీ పెండ్లిబాకి తీర్చేస్తే, మనకు ఏ అప్పులు వుండవు. నేను సంతోషంగా వుండగలను. అది అక్కడి విశేషాలు. అందరిసంగతులు వివరంగా రాధకు చెప్పసాగాడు.

దశరథరావు రవి నాన్నగురించిగాని. వాళ్ళ అమ్మ గురించిగాని ఏవిషయము తెలుపలేదు. రాధకూడా వారి గురించి అడుగనూలేదు.

రాధమనసులో ఎన్నోప్రశ్నలు ఆవరించింది. 'రండి, స్నానంచేసి భోంచేద్దురుగాని, ఎప్పుడు భోజనం చేశారో మరి' అని నాన్న స్నానానికి ఏర్పాటు చేసింది.

డైనింగ్ టేబుల్‌మీద కూర్చొని ఆలోచించసాగింది. తల్లి చనిపోయిననాటినుండి నాన్న మరొకపెండ్లి చేసుకోకుండా రాధను గారాభంగా పెంచాడు. తన పట్టుదల, పంతము నెరవేర్చుకోవాలని, తనమాటకు ఎవరూ బదులు చెప్పకూడదని, శాశనములు చేసి, రాధకు పెద్ద సంపన్న కుటుంబములో వరుని ఎన్నుకొని, ఏకొరవలేకుండా వైభవంగా పెండ్లి చేశాడు.

అటువంటినాన్న, తన అల్లుడు జూదగాడని, త్రాగుబోతని, వ్యభిచారి అని తెలిస్తే యిక అతనిగుండె ఆగిపోదా? అని, 'తనభర్త ప్రవర్తన ఏనాటికైనా తెలిస్తే బ్రతుకుతాడా? హే భగవాన్, అతను అన్నింటిని భరించేశక్తిని ప్రసాదించు. నాకు నాన్నతప్ప ఎవరులేరు' అని మనసులోనే అనుకొన్నది రాధ బాధగా.

కొందరి దాంపత్యం పూర్వజన్మసుకృతంవలన దైవంలాంటిభర్త కలుగుతాడు. మరికొందరి దాంపత్యాలు, అన్నీవున్న నాలాగే, కలయికలేక బాధలుపడుతూ వుండవలసినదే.

'ఏమిటమ్మా! ఏదో నీవే కూర్చొని పరధ్యానంగా ఆలోచిస్తున్నావు' అని దశరథరావు డైనింగ్ టేబుల్‌నందలి మరో కుర్చీలో కూర్చొన్నాడు.

రాధ 'ఏమి లేదునాన్న! మిమ్మల్ని చూడాలని చాలాసార్లు అనుకొనేదాన్ని కాని....కాని....రాలేకపోతున్నాను, అని అన్నం పళ్లెంలో వడ్డిస్తూ అనగా-

దశరథరావు 'అవేనమ్మా? రక్తబంధం ఎంతటి నీచులైన, బీదవాడైననూ, ఒకేరక్తం పంచుకపుట్టినవాళ్లకు యిలాంటివి వీడలేనిబంధం కలుగుతుంది. భగవంతుడు




జుపిటర్ వారి అత్యుత్తమమైన తయారింపులు!

• జుపిటర్ ఫైన్ • వెస్టన్ • షోర్
• కూల్ టెక్స్ • విజయ్ • కాస్మో

మీరు బనియన్లు కొనే ముందు "జుపిటర్" మార్కు-వున్నదా అని చూచి కొనండి.

హైదరాబాదు - సికిందరాబాదు మినహా అన్ని చోట్లలో ఏజెంట్లు కావలెను.

— తయారించువారు —

Grams : JUPITER Phone: 20670

**Jupiter Knitting Company**

Lakshminagar Main Road,
TIRUPUR - 638 602.

అనురాగం, ప్రేమ, మొదలైనవాటితో ముడివేశాడు' అని అన్నం కలుపుకొని తినసాగాడు.

దశరథరావుకు కడుపునిండా తనచేతులతో రాధ భోజనం వడ్డించింది. అతనూ ఆప్యాయతగా కడుపునిండా తిని, 'అమ్మా రాధా! నాకు ఎంత పొలాలు, పాడిపంటలు వున్ననూ నీలాంటి చల్లని చేతులతో వండిపెట్టేవారు నీతోనే దూరమై పోయారు' అని బాధగా అంటూవుంటే—

రాధకు కన్నీరు గిర్రున తిరిగింది. 'ఎందుకునాన్న మీరు అంతగా బాధపడుతున్నారు. పొలాలు కౌలుకుయిచ్చి మీరు నాతో వుండవచ్చునుకదా' అన్నది.

దశరథరావు పళ్లెంలో చేతులు కడుక్కొంటూ, 'వుంటానమ్మా! వుంటాను. అక్కడ బాకీలు అవి తీర్చి త్వరలో వచ్చి, నీచేతిముద్దలు తింటూ, నా మనవడు, మనవరాలితో ఆడుకొంటూ, నీచేతుల్లో కండ్లు మూస్తానమ్మా' అన్నాడు.

ఆటుతర్వాత దశరథరావు విశ్రాంతికోసం బెడ్ రూముకు వెళ్ళాడు. రాధ లోనికివచ్చి 'ఎప్పుడనగా బయలుదేరారో, మీ అల్లుడుగారు రావడానికి రాత్రి 10 గంటలు అవుతుంది. అందాక నిద్రపోండి' అనిచెప్పి వెళ్ళింది.

దశరథరావు రైలులో రావడంవలన భోజనంచేయగా వెంటనే నిదురపోసాగాడు. రాధ నిదురపోతున్న తన తండ్రినిచూచి సోఫాలో కూర్చొని 'పాపం నాన్న తన కూతురు బాగుకోసం ఎటువంటి సుఖానికి నోచుకోలేదు. అమ్మ తన్ను 10 సం॥లు వుండగా, నాన్నచేతిలో వుంచి, శాశ్వతంగా కన్ను మూసింది. తన కూతుర్ని, డబ్బు, చదువు, హోదా, పలుకుబడివున్నవానికిచ్చి పెండ్లి చేయాలని, తనపంతం జయించాలని, రవికిచ్చి పెండ్లిచేయక, గోపాల్ కిచ్చి పెండ్లి జరిపించాడు.

కాని ...కాని.... .. అదే అల్లుడు ఒక త్రాగుపోతు, జూదరి, ఆడవాళ్ళతో సాంగత్యం వున్నవాడని తెలుస్తే ఆ మెత్తనిహృదయం తట్టుకోగలదా!

'హే భగవాన్, నాతండ్రికి ఎటువంటికష్టం రానీయకుండా చూడు. నా అనేది నా తండ్రి. వారికి ఏబాధలు కలుగకుండా వుండేవిధంగా అనుగ్రహించు. ఈరోజు నాభర్త ఏ అలవాట్లులేకుండా యింటికి వచ్చేవిధంగా నన్ను దయచూడు' అని పరిపరివిధాలుగా ఆలోచించసాగింది.

సాయంత్రం 4-25 ని॥లు కావస్తుంది. బెడ్ రూములో వెళ్ళిచూడగా నాన్న యింకా నిద్రపోవడంచూచి రాధ 'గ్రామంలో కూలివార్లతో పనులు పురమాయించి, పంటపొలాలతో నిద్రలేకుండా వుండేనాన్న హాయిగా నిద్రపోని, వారు ఎప్పుడు లేస్తారో అప్పుడే వస్తానని,' మనసులోనే అనుకొన్నది.

అలా ఎంతసేపు నిదురపోయారో దశరథరావుకు తెలియదు. ఏదో, హాలులో గట్టిగా మాటలు రావడంవలన మేల్కొన్నాడు. గదిలో లైటు వెలుగుతుంది. ఆదుర్దాగా లేచి, తనవాచిలో టైం చూసుకొన్నాడు. రాత్రి 9-30

గంటలు కావస్తుంది. 'చాలాసేపు నిద్రపోయానే' అని క్రింద హాలులోనికి వెళ్ళాడు.

గోపాల్ మరో యువతితోవచ్చి, త్రాగినమైకంలో రాధనుచూచి తూలుతూ, 'నోరు ముయ్యి! యిది నా యిల్లు. నాయిష్టం, నాకు నచ్చినవిధంగా వస్తూ పోతూ వుంటాను, అనేకమంది ఆడవాళ్ళతో సరసాలాడుతూ వుంటాను. నీవెవరు అడగటానికి. మీనాన్న నీకు పెండ్లంటు జరగాలని పెద్ద హోదాగా అల్లుడు కావాలని చేశాడేకాని, నా మంచి చెడ్డలు వారికేం తెలుసు. ఏదో పెద్దవారు బ్రతిమాలడం వలన నిన్ను చేసుకొన్నానేకాని నా ఆనందానికి అడ్డు అవడానికి కాదు' అని అంటూ - ప్రక్కనున్న దాన్నిచూచి తూలుతూ 'రా డియర్! మనం బెడ్ రూముకు వెళదాం' అని దాని చేతులుపట్టుకొని మెట్లు ఎక్కి పోసాగాడు.

రాధ కన్నీరుకారుస్తూ అడ్డంగానిలబడి వారిని పోనీయకుండా 'ఏమండీ! నాప్రాణంలోప్రాణం నాన్న, వారుగాని యీసమయంలో మిమ్మల్ని చూశారంటే, గుండె బ్రద్దలై పోతుంది. ఈ రోజుమాత్రం ఈమెను పంపించేయండి. యికమీదట మీ మాటలకు ఆనందానికి అడ్డురాను. మీ కాళ్ళమీదపడి బ్రతిమాలుతాను, నాకు అన్యాయం చేయకండి అని కాళ్ళమీదపడగా—

'ఛీ, నా కాళ్లు వదులు అని కాలుతో త్రోశాడు, ఆ త్రోపుకు రాధ నాన్న అంటూ దూరంగా పడిపోయింది.

—(ఇంకా వుంది)


కథాంజలి

[చక్కని కథల మాస పత్రిక]

స్థాపితం. 1938

| | |
|---|---|
| విడి ప్రతి | ... 50 పైసలు |
| సంవత్సర చందా | ... రూ. 12-00 |

(రెండు ప్రత్యేక సంచికలతో సహా)
నేడే చందాదారులుగా చేరండి.

అన్ని హెగ్గిన్ బాథమ్స్ బుక్ స్టాల్సులో దొరుకును.

* కథాంజలి *

నెం. 10, మురుగేశ మొదలి వీధి,
మదరాసు - 600 079.





చండి - చాముండి

ఓ దుర్మార్గుని పైశాచికకృత్యంవల్ల తల్లిని పోగొట్టుకొని, తండ్రికి దూరమై అడవిలోని క్రూరజంతువులతోపాటు సహచరించి లేడీ టార్జాన్‌గా మారింది చాముండి.

డబ్బు గబ్బై రాజ్యమేలుతున్న యీరోజుల్లో ఓ ధర్మాత్మునిసహాయంతో తన తోబుట్టువుకు వివాహం జరిపించి ఆ ధర్మాత్ముడి కోరినకోరికకు తనజీవితాన్ని పణంగా పెడుతున్నసమయంలో డబ్బుకోసం ఆ ధర్మాత్ముడ్ని అతడి సోదరుడే చంపి ఆనేరాన్ని తనపై మోపి బలమైన సాక్ష్యలతో తనకు యావజ్జీవ కారాగారశిక్ష విధింపజేస్తే చేసేది లేక జెయిల్‌నుంచి తప్పించుకుని తనజీవితంతో ఆడుకున్న ఆ నీచుడ్ని అంతమొందించాలనుకుంటుంది-చండి.

ఈ చండి-చాముండీలు ఎలా కల్సుకున్నారు? తమ జీవితాలతో ఆటలాడుకున్న వీరుల్ని ఎలా అంతమొందించారు? అన్నవివరాలు సురేఖా పిక్చర్స్ 'చండి-చాముండి' వర్ణచిత్రంద్వారా తెల్సుకుంటాం.

ముదుమలై అడవుల్లోని ప్రకృతి - ఆ ప్రకృతితోపాటు చిత్రం అద్యంతమూ నటించిన ఏనుగులు యీచిత్రంలో ప్రత్యేకం కాగా చండిగా కవిత, చాముండిగా విజయలలిత పోటీపడి నటించారు. నూతనప్రసాద్, జీవా, రమణమూర్తి, పాకీ రంగారావు, సుత్తిజంటవేలు, వీరభద్రరావు, శ్రీలక్ష్మి, బిందుగోష్, జయమాలిని ప్రముఖ పాత్రల్ని నిర్వహించారు.

ఈ పూర్తియాక్షన్ సెంటిమెంట్ కథా వర్ణచిత్రానికి కథ-మాటలు: పేరాల సమకూర్చగా సంగీతం: సత్యం. ఛాయ: రంగా. కళ: బి. చలం, కూర్పు: నాయని మహేశ్వరరావు, సహకార దర్శకత్వం: యస్. పి. రంగారావు, సహాయ దర్శకత్వం. వి. వీరభాస్కర, స్టిల్స్: శివాజీ, ప్రొడక్షన్: మోహన్ ముఖ్య సాంకేతికవర్గం. నిర్మాత: జె.ప్రకాష్, స్క్రీన్‌ప్లే-దర్శకత్వం. జె. యస్. రెడ్డి.

* * *